1. ఆకొన్నకూడె యమృతము
తాకొందక నిచ్చువాడె దాత ధరిత్రిన్
సోకోర్చువాడె మనుజుడు
తేకువ గలవాడె వంశతిలకుడు సుమతీ

2. ఇమ్ముగ జదువని నోరును,
నమ్మా యని పిలిచి యన్నమడుగని నోరున్
తమ్ముల బిలువని నోరును
గుమ్మరి మను ద్రవ్వినట్టి గుంటర సుమతీ

3. ఎప్పటి కెయ్యది ప్రస్తుత
మప్పటికా మాటలాడి యన్యులమనముల్
నొప్పింపక తా నొవ్వక
తప్పించుక తిరుగువాడు ధన్యుడు సుమతీ

4. ఎప్పుడు తప్పులు వెదకెడు
నప్పరుషుని గొల్వ గూడదది యెట్లన్నన్
సప్పంబు పడగనీడను
గప్ప వసించు విధంబు గదరా సుమతీ

5. కులకాంతతోడ నెప్పుడు
గలహింపకు వట్టితప్ప ఘటియింపకుమీ
కలకంఠికంట కన్నీ
రొలికిన సిరి ఇంటనుండ నొల్లదు సుమతీ

6. కూరిమి గల దినములలో
నేరము లెన్నడును గలుగనేరవు మరి యా
కూరిమి విరసంబైనను
నేరములే తోచుచుండు నిక్కము సుమతీ

7. తనకోపమె తనశత్రువు
తన శాంతమె తనకు రక్ష దయ చుట్టంబౌ
దన సంతోషమె స్వర్గము
తన దుఃఖమె నరకమండ్రు తథ్యము సుమతీ

8. తనవారు లేనిచోటను
జనవించుక లేనిచోట జగడముచోటన్
అనుమానమైనచోటను
మనుజునకున్ నిలవదగదు మహిలో సుమతీ

9. తలనుండు విషము ఫణికిని
వెలయంగా దోకనుండు వృశ్చికమునకున్
తల తోక యనక యుండును
ఖలునకు నిలువెల్ల విషము గదరా సుమతీ

10. బలవంతుడ నాకేమని
పలువురతో నిగ్రహించి పలుకుట మేలా
బలవంతమైన సర్పము
చలిచీమలచేత జిక్కి చావదె సుమతీ

11. మంత్రిగలవానిరాజ్యము
తంత్రము చెడకుండ నిలుచు దఱచుగ ధరలో
మంత్రివిహీనుని రాజ్యము
జంత్రపు గీలూడినట్లు జరగదు సుమతీ

12. లావు గలవానికంటెను
భావింపగ నీతిపరుడు బలవంతుండౌ
గ్రావంబంత గజంబును
మావటివాడెక్కినట్లు మహిలో సుమతీ

13. శుభముల నొందని చదువును
నభినయముగ రాగరసము నందని పాటల్
అభిలాష లేని కూటమి
సభ మెచ్చని మాటలెల్ల చప్పన సుమతీ

14. పదుగురాడు మాట పాటియై ధర జెల్లు
ఒక్కడాడు మాట ఎక్కదెందు
ఊరకుండువాని నూరెల్ల నోపదు
విశ్వదాభిరామ వినురవేమ

15. భూమిలోన పుట్టు భూసారమెల్లను
తనువులోన పుట్టు తత్త్వమెల్ల
శ్రమములోన పుట్టు సర్వము తానౌను
విశ్వదాభిరామ వినురవేమ

16. ధనము కూడబెట్టి ధర్మంబు సేయక
తాను దినక లెస్స దాచుగాక
తేనెటీగ గూర్చి తెరువరి కియ్యదా
విశ్వదాభిరామ వినురవేమ

17. పరుల మోసపుచ్చి పరధనమార్జించి
కడుపు నింపుకొనుట కాని పద్దు
ఋణము సేయు మనుజు డెక్కువ కెక్కునా
విశ్వదాభిరామ వినురవేమ

18. మాటదిద్దవచ్చు మరి ఎగ్గు లేకుండ
దిద్దవచ్చు రాయి తిన్నగాను
మనసు దిద్దరాదు మహిసెంత వారికి
విశ్వదాభిరామ వినురవేమ

19. తెలుగదేల యన్న దేశంబు తెలు గేను
దెలుగు వల్లభుండ తెలుగొ కండ
యెల్ల నృపులు గొలువ నెరుగవే బాసాడి
దేశభాషలందు దెలుగు లెస్స

20. ఒరులేయవి యొనరించిన
నరవర! యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్.